# రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చిన టూ టౌన్ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా సరిత క్లినిక్ సెంటర్ రోడ్లపై ఏర్పడిన గుంతలను స్థానికులతో కలసి ఇన్స్పెక్టర్ బాలకృష్ణ , పోలీస్ సిబ్బంది పూడ్చారు.ప్రజా భద్రత ప్రాధాన్యత చర్యలలో భాగంగా రోడ్లపై ప్రమాదకరంగా మారిన పెద్ద గుంతలను పూడ్చి ట్రాఫిక్ రద్దీ తగ్గి,ప్రమాదాల నివారణకు ఇది దోహదపడుతుందని ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వాహనదారులుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 14 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5



- ఏప్రిల్ 25లోపు 330 స్లాట్ బుకింగ్ లు క్లియర్ చేయాలి
- భూ భారతి ఆమోదిత దరఖాస్తులు వెంటనే అప్డేట్ చేయాలి
- సాదా బైనామా దరఖాస్తుల్లో తప్పిదాలు అస్సలు ఉండకూడదు
- రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

# రెవెన్యూ వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు సహించం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రెవెన్యూ వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను హెచ్చరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, భూ భారతీ, సాదా బైనామా, ఇతర రెవెన్యూ సంబంధిత పెండింగ్ అంశాలపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సమయానికి పూర్తి కావాలంటే భూ సేకరణలో ఎటువంటి జాప్యం ఉండకూడదన్నారు. ప్రాజెక్టులకు

మిగతా 2 లో...

# రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత....

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్ ,సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని

మిగతా 2 లో...

# ఇదేం పద్ధతి సారూ....!

- విద్యార్థులతో ధాన్యం ఆరబోత పనులు ఏపీ నుంచి మంగాపురం తండా కు తరలింపు ఎర్రటి ఎండలో ధాన్యం ఆరబోసిన విద్యార్థులు.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు...విద్య సంగతి దేవుడెరుగు...ఎర్రటి ఎండలో మైనర్ విద్యార్థులను.... తన పొలం పనులు చేయించుకుంటున్న ఘటన ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది...వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఆంధ్రప్రదేశ్ లోని పెనుగ్రంచి ప్రోలు మండలం లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నాడు. తన సొంత గ్రామంలో

మిగతా 2 లో...

## తక్కువ ఆదాయ వర్గాలకు

# శ్రీరామ్ హిల్స్ వద్ద ప్లాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 9 లక్షల 90 వేలకు అందుబాటులోకి రానున్న 450 ప్లింత్ ఏరియా ఫ్లాట్
- పారదర్శకంగా లాటరీ పద్ధతిన ఫ్లాట్ లు కేటాయింపు
- తెలంగాణ గృహ నిర్మాణ మండలి ఆధ్వర్యంలో నిర్మించిన ఫ్లాట్ ల కేటాయింపుపై వివరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తక్కువ ఆదాయ వర్గాలకు బోనకల్ రోడ్ శ్రీ రామ్ హిల్స్ వద్ద 450 ప్లింత్ ఏరియా ఫ్లాట్లు

మిగతా 2 లో...

# రెవెన్యూ వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు సహించం

(మొదటి పేజీ తరువాయి...)

అవసరమైన భూములను గుర్తించి చట్టబద్ధమైన విధానాల ప్రకారం త్వరితగతిన స్వాధీనం చేసుకోవాలని సూచించారు.ముందుగా పెండింగ్ లో ఉన్న మెయిన్ కాలువల పనులపై దృష్టి సారించి, అన్ని సమస్యలను పరిష్కరించాలని, రైతులతో చర్చించి వారిని ఒప్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ దాదాపు పూర్తయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో రైతుల వల్ల ఫీల్డ్ స్థాయిలో పనులు నిలిచిపోతున్నా యని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే రైతులతో సమన్వయం చేసుకొని భూములను స్వాధీనం చేసుకోవాలని, చట్టంపై అవగాహన కల్పించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులను అడ్డుకోవద్దని స్పష్టం చేశారు. రికార్డులు పరిశీలించి, నాలా ప్రక్రియలు, లేఅవుట్ అనుమతులు, తదితర అంశాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే పరిహారం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మూడవ రైల్వే లైన్ కు సంబంధించిన పెండింగ్ భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఆమోదం పొంది ఇంకా భూ భారతి పోర్టల్ లో అప్డేట్ కానీ దరఖాస్తులపై సమీక్షించి అప్డేట్ కాకపోవడానికి గల కారణాలపై తహసీల్దార్లను కలెక్టర్ ప్రశ్నించారు. భూ భారతి పోర్టల్ లో వివరాలను తక్షణమే అప్డేట్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని, నిర్దేశిత కాలపరిమితిలో భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఏప్రిల్ 25 లోపు 330 పెండింగ్ స్లాట్ బుకింగ్ లను తహసీల్దార్లు పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. పట్టాదారు యాజమాన్యంపై ఎటువంటి సందేహాలు ఉన్నా పరిశీలించి నిబంధనల ప్రకారం పట్టా రద్దు ప్రక్రియను చేపట్టాలని, కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ స్లాట్ బుకింగ్ లను పెండింగ్ లో ఉంచకూడదని స్పష్టం చేశారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. సాదా బైనామా ప్రక్రియలో ఎటువంటి తప్పిదం ఉండకూడదని, ఏ చిన్న పొరపాటు జరిగినా తహసీల్దార్లపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును స్పష్టంగా, నిబంధనల ప్రకారం పరిశీలించాలని, మంజూరు చేసిన వాటిని క్రాస్ చెక్ చేస్తామని ఎటువంటి అక్రమాలు గుర్తించినా తీవ్ర చర్యలు తీసుకుంటామని తహసీల్దార్లను కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు.స్లాట్ బుకింగ్ సేవలను కూడా పూర్తి స్థాయిలో విని యోగం కావడం లేదని అన్నారు. ప్రజలకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత 6 నెలల్లో స్లాట్ బుకింగ్ రద్దులకు గల కారణాలతో సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.అక్రమ గనుల తవ్వకాలపై పూర్తిస్థాయిలో నియంత్రణ విధించాలని జిల్లా కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేకుండా ఎటువంటి గనుల తవ్వకాలు జరగ కూడదని, రెవెన్యూ సిబ్బంది సహకారం లేకుండా అక్రమ మైనింగ్ జరగడం అసాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలోనే ఈ అంశంపై కఠిన సూచనలు ఉన్నాయని పేర్కొంటూ, ఎక్కడైనా అక్రమ తవ్వకాలు గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి వాహనాన్ని విడుదల చేయరాదని హెచ్చరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా చేసిన వారిపై 10 వేల, 20 వేలు వంటి చిన్నపాటి జరిమానాలు విధించడం కాకుండా, తప్పనిసరిగా వాహనాలను సీజ్ చేసి, ఆర్ సీని కూడా స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, ఇరిగేషన్, నేషనల్ హై వే, రైల్వేస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఏడి మైన్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం పద్ధతి సారూ....!



(మొదటి పేజీ తరువాయి...)

సోమవారం వ్యవసాయం పనుల కోసం విద్యార్థులను అక్కడ నుంచి "తీసుకొచ్చి వెట్టి చాకిరి చేయించారు. తన పొలంలో ధాన్యం ఆరబెట్టే పనికి ఉపయోగించారు. ఎర్రటి ఎండలో 8 మంది స్కూల్ యూనిఫామ్ కలిగిన విద్యార్థులు ధాన్యం ఆరబెడుతుంటే స్థానికులు కళ్లు చెమ్మగిల్లాయి. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ఇలా సొంత గ్రామంలో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించుకోవటం చర్చంశనీయంగా మారింది. చదువుకోవాలంటే ఉపాధ్యాయుల సొంత పనులు చేయాలా అనే పలువురు మండిపడుతున్నారు.

## రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత....

(మొదటి పేజీ తరువాయి...)

రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్ టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్ టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ ల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఎస్ ఫంక్షన్ హాల్ లో అంగన్ వాడి టీచర్లకి స్మార్ట్ ఫోన్లు పంపిణి కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాజకీయప్రయోజనాలకి అతీతంగా పనిచేయాలి.యూనియన్ల పేరుమీద పోరాటాలు, ఉద్యమాలు చేస్తే ఏమి కావు మీరు శక్తివంచన లేకుండా పనిచేస్తే చాలు మీకు కావాల్సినవి, రావాల్సినవి మీకు వస్తాయి.మీకు ఇచ్చే ఫోన్ సక్రమంగా వాడాలి.అంగన్ వాడిలో మీరు రోజు వారు చేసే పనులు మొత్తం ఇందులో పెట్టాల్సి వస్తుంది.చాలా మంది దీన్ని సైతం రాజకీయం చేయాలని చూస్తారు.ఎవరి మాటలు వినొద్దు.మీ ఫోన్ లో ప్రతీది మీ పైన ఆఫీసర్లు పరిశీలుస్తూనే వుంటారు.

## సురక్షితంగా గమ్యానికి చేరుకోండి అవగాహన కార్యక్రమం

- 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన
- కూసుమంచి, జీళ్ళచెరువు, అగ్రహారం గ్రామాల్లో కార్యక్రమం
- గ్రామస్థులతో భద్రతా నిబంధనలు పాటిస్తామని ప్రమాణం




**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి** 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు సురక్షితంగా గమ్యానికి చేరుకోండి కార్యక్రమాన్ని కూసుమంచి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కూసుమంచి సీఐ సంజయ్, ఎస్.ఐ నాగరాజు ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కూసుమంచి, జీళ్ళచెరువు, అగ్రహారం గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు మరియు గ్రామ పెద్దలతో ప్రమాణం చేయించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా బైక్‌పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో సీట్ బెల్ట్ కట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. అధిక వేగంతో వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు.అలాగే రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదని, వాహనంలో అనుమతించిన వ్యక్తులకంటే ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదని, పాదచారులు జెబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్ దాటాలని తెలిపారు. ప్రమాదం జరిగిన సందర్భంలో వెంటనే 100 లేదా 112 ఎమర్జెన్సీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కొండా క్రిష్ణవేణి, జీళ్ళచెర్వు సర్పంచ్ ఐతగాని వెంకటరమణ,అగ్రహారం సర్పంచ్ మల్లెల స్వాతి,పలువురు గ్రామస్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## తక్కువ ఆదాయ వర్గాలకు శ్రీరామ్ హిల్స్ వద్ద ఫ్లాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లో తెలంగాణ గృహ నిర్మాణ మండలి ఆధ్వర్యంలో బోనకల్ రోడ్డులో శ్రీ రామ్ హిల్స్ వద్ద నిర్మించిన ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులకు వివరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బోనకల్ రోడ్డులో మొత్తం 126 ఫ్లాట్లు సిద్ధంగా ఉన్నాయని, ఒక్కో ఫ్లాట్ ధర 9 లక్షల 90 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఫ్లాట్లకు దరఖాస్తు చేసుకునే ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 18 లోపు మీ సేవా కేంద్రాల ద్వారా ఒక లక్ష ముందస్తు చెల్లింపును చేయాలని సూచించారు. ఫ్లాట్ కేటాయింపు జరగనట్లయితే చెల్లించిన ఒక లక్షను తిరిగి చెల్లిస్తామని తెలిపారు.గతంలో యాక్సెస్ సమస్యల కారణంగా ఎవరూ ముందుకు రాలేదని, ప్రస్తుతం ఆ సమస్య పూర్తిగా పరిష్కరించబడిందని, కాలనీకి పూర్తి స్థాయి రహదారి సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు.తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన ఉద్యోగులు, ముఖ్యంగా నాలుగో తరగతి సిబ్బంది, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని, వారి నెలవారీ ఆదాయం రూ. 25 వేల నుండి రూ. 50 వేల మధ్య ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల మధ్య ఏప్రిల్ 22న లాటరీ విధానం ద్వారా పారదర్శకంగా ఫ్లాట్లను కేటాయిస్తామని తెలిపారు.లాటరీలో ఎంపికైన వారికి కేటాయింపు అనంతరం 15 రోజులలో 25 శాతం మొదటి విడత చెల్లించాల్సి ఉంటుందని, 60 రోజులలో 50 శాతం రెండవ విడత, 90 రోజులలో మిగిలిన 25 శాతం మూడవ విడత చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖాధికారులు తమ సిబ్బందికి ఈ కాలనీ గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తెలంగాణ గృహ నిర్మాణ మండలి ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



**ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు . వేసవి కాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ఉదయం సాయంత్రం సమయంలో తప్ప మధ్యాహ్నం వేళలో బయటికి రాకూడదన్నారు .వృద్ధులు,గర్భిణీలు, చిన్నపిల్లలు ఈ ఎండ వేడిమికి అసలు బయటికి రాకూడదన్నారు.వడదెబ్బ కి గురికాకుండా ఎక్కువ మోతాదులో తాగునీరు, మజ్జిగ,కొబ్బరి నీళ్లు, పండరసాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు,పానీయాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.వడదెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు .

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని,చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని,ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని,వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని,బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు.అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలి వేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట, దాహం,బలహీనత, తల తిప్పడం,కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందే వరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయండి

- **టౌన్ ఏసీపీ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లేపల్లి లో నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ఆన్ లైఫ్ ఆన్ వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో వివరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

## డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శిగా యంగల

- **అభినందించిన జిల్లా, బోనకల్ మండల సిపిఐ నాయకులు**



**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కార్యదర్శిగా యంగల ఆనందరావు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి 2వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో 31 మంది కౌన్సిల్ సభ్యులుగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా, 11 మంది ఆఫీస్ బేరర్లుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆనందరావు మాట్లాడుతూ...రానున్న రోజుల్లో దళిత హక్కుల పోరాట సమితి పక్షాన దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, దళితుల అభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ఎన్నిక పట్ల కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా సమీతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల సిపిఐ కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయలు, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహరావు, ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిన వాహనదారులను పూలతో స్వాగతించిన పోలీసులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రోడ్డు భద్రతను, ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రోత్సహించడానికి నగరంలో హెల్మెట్ ,సీటుబెల్ట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ ఖమ్మం వన్ టౌన్ పోలీసులు పూలతో స్వాగతం పలుకుతూ.. ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఖమ్మం వన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు రోడ్డు భద్రతనియమాలు పాటించేలా ప్రజలను సమాయత్వం చేసేందుకు హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించిన వారిని అభినందించడం,తద్వారా ఇతరులను కూడా ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రాణ రక్షణ ముఖ్యం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం. అలాగే, హెల్మెట్ లేకుండా వచ్చిన పోలీసులు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు.రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలన్నారు.పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు శుభాభినందనలు

- **జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల, సమయపాలనతో సాధించిన ఈ విజయము మీ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని ఆయన అన్నారు.. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందని పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఉపాధి కూలీ పనుల పరిశీలన

- **పరిశీలించిన ఏపీవో బసవోజ్ కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి**




**బోనకల్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో సాగుతున్న ఉపాధి హామీ పనులను ఈజీఎస్ ఏపీఓ బసవోజు కృష్ణకుమారి , బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి సోమవారం పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని కూలీలకు సూచించారు. కూలీల హాజరును తనిఖీ చేసి, పని ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటిస్తూ పనులకు హాజరు కావాలని కోరారు. వ్యవసాయ కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి , ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి భాధ్యత



**నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని నేలకొండపల్లి ఏఎస్సై లతీఫ్ షరీఫ్ పేర్కొన్నారు. మండలం లోని ఆజయ్ండా లో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రయాణం చేసేటప్పుడు ఇంటి వద్ద ఉన్న కుటుంబం ను మనం గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ శివాజీ, ఉప సర్పంచ్ పూల్సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు. కానిస్టేబుల్ రాజేష్, అంగన్వాడీ టీచర్ చంద్రావతి, వీవో, అధ్యక్షురాలు కవిత, ఫీల్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, తేజావత్ నరేష్, సుశీల, లక్ష్మణరావు, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గిరిజన బిడ్డ కార్తీక్ ప్రతిభ



**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బోనకల్ గిరిజన బిడ్డ బానోత్ కార్తీక్ ప్రతిభ చాటాడు. 1000 మార్కులకు గానూ 983 మార్కులు కార్తీక్ సాధించాడు. మండల కేంద్రానికి చెందిన బానోత్ మురళి, పార్వతీల కుమారుడైన కార్తీక్, ఖమ్మంలోని కృష్ణవేణి కాలేజిలో చదువుతూ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచాడు. చిన్ననాటి చదువును రావినూతల వాణి విద్యాలయంలో పూర్తిచేశాడు. అనంతరం కార్తీక్ 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించాడు. తండ్రి బానోత్ మురళి కాంగ్రీట్ పనుల మేస్త్రీగా ఇద్దరు కుమారులకు మంచి విద్యను అందిస్తున్న తీరును గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. కార్తీక్ విజయం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామానికి , గిరిజన కాలనీకి గర్వకారణంగా నిలిచిన కార్తీక్ భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అత్యధిక మార్పులు సాధించిన బానోత్ కార్తీక్ పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

## పిల్లలకి పోషక ఆహార పదార్థాలు పెట్టాలి



**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం, కోమట్ల గూడెం, లావుడియా తండా చీమలపాడు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో ఆ గ్రామాల పరిధిలోని సూపర్వైజర్ల ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లుల మీటింగ్ ఏర్పాటు చేసి స్థానికంగా లభించే పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల గురించి చిరుధాన్యాల గురించి ఆరోగ్యకరమైన వంటకాలు ఎలా తయారు చేసుకోవాలి అనే విషయం తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గీతా బాయ్, మాలతి కుమారి, ఎం రమణ, సర్పంచ్ మాలోతు లలితె, సర్పంచ్ ఎర్రిపోతూ జయసుధ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు గ్రామస్తులు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో రాష్ట్ర మూడో ర్యాంకు సాధించిన వర్షిత్



**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి :** ఇంటర్మీడియట్ రెండో సంవత్సర ఫలితాలలో సింగరేణి మండలం చీమలపాడు కు చెందిన పాటి వర్షిత్ ఎంపీటీసీ గ్రూపులో 994/1000 మార్కులు సాధించి టాఫర్ గా నిలిచాడు. పాటి శ్రీనివాసరావు-ఉమ దంపతుల కుమారుడైన వర్షిత్ చిన్న తనం నుండే చదువు లో చురుకుగా ఉండే వాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు కావడంతో పిల్లల చదువుల కోసం జిల్లా కేంద్రం ఖమ్మం వచ్చి ప్రయివేటు హాస్టల్ పెట్టి తమ జీవనోధితోపాటు పిల్లలను చదివించారు. ఖమ్మం నారాయణ కళాశాలలో ఇంటర్ నభ్యసించిన వర్షిత్ తల్లి దండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా వర్షిత్ మాట్లాడుతూ మంచి కంప్యూటర్ ఇంజనీరింగ్ కావాలనే తన ఆకాంక్షను వెలిబుచ్చాడు. వ్యవసాయరంగానికి సాంకేతను జోడించి రైతన్నలను తోడ్పాడాలని ఉందని ఆయన పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- **12వ వార్డు డ్రైనేజీని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాధం ప్రజలకు సూచించారు. సోమవారం మధిర పట్టణంలోని 12 వార్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను చైర్మన్ సుజాత, ఆ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన, రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలిగించాలని అధికారులను ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరు సహకరించాలన్నారు. చెత్తను రోడ్లు, డ్రైనేజిల్లో పడేయకుండా మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే అరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ, మేస్త్రి నరేష్, స్థానిక నేతలు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో మరింత చైతన్యం రావాలి

- **ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజల్లో మరింత చైతన్యం రావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు. దేశవ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలోనూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటి నియంత్రణ కోసం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుంచి 18 వరకు చేపట్టిన అరైవ్ – అలైవ్ కార్యక్రమాలలో భాగంగా టౌన్ ఏసీపీ రమణ మూర్తి పర్యవేక్షణలో నగరంలోని మిర్చి మార్కెట్ కు వచ్చే రైతులకు, ట్రాలీ డ్రైవర్లకు అవగాహన పెంపొందించేందుకు వీలుగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

## రాపల్లి విద్యార్థికి రాష్ట్ర స్థాయి ఐదవ ర్యాంకు



**బోనకల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** రాపల్లి గ్రామానికి చెందిన ఏలూరి శ్రీవాత్సవ్ సాయి ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ కూకట్ పల్లిలోని అవినాష్ కళాశాలలో ఎంఈసి గ్రూప్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీవాత్సవ్ సాయి 500 మార్కులకు 492 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాన్ని సాధించారు. ప్రస్తుత ట్రెండ్కు భిన్నంగా ఇంటర్లో ఎంఈసి గ్రూపును ఎన్నుకున్న ఈ వాత్సవ్ తదనుగుణంగానే మంచి మార్కులు సాధించడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. శ్రీ వాత్సవ్ తండ్రి శ్రీకాంత్ కాంట్రాక్టర్గా పని చేస్తున్నారు. శ్రీవాత్సవ్ రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించి రాపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకు వచ్చాడని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామానికి చెందిన పలువురు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. కళాశాల యాజమాన్యం శ్రీవాత్సవ్ను ప్రత్యేకంగా అభినందిస్తూ రూ. 10వేల నగదు పారితోషికాన్ని అందజేసింది.

## ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా నూతన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గుర్రాలపాడు అంగన్వాడి కేంద్రం నందు ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. హైదరాబాదు యశోద హాస్పిటల్ వైద్య బృందం, వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం పాల్గొని ఈ మెగా శిబిరానికి వివిధ కారణాలతో వచ్చిన పేషెంట్లకు ఉచితంగా హెల్త్ చెకప్ లు సుమారు ఒక టెస్ట్ వచ్చి 2000 రూపాయలు నుండి 3000 రూపాయలకు అయ్యే ఖర్చు కూడా ఉచితంగా యూనియన్ వాళ్ళు చేయించినారు. రావూరి జాన్ బాబు మేనేజర్ ఆధ్వర్యంలో హైదరాబాదు మలకపేట యశోద హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్స్ అఖిల్, నిలోఫర్, సాయి దుర్గ, డాక్టర్ ఉమాదేవి కార్డియాలజిస్ట్ టెక్నీషియన్ మరియు వారి సిబ్బంది, పితాని వెంకటేష్ మేనేజర్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం డాక్టర్ విద్య, రామకృష్ణ (ఏ ఆర్) పాల్గొన్నారు. ఈ శిబిరానికి వచ్చిన వైద్య బృందానికి మరియు హెల్త్ చెకప్ కోసం వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేసినది అదాలత్ నరేందర్, వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన షేక్ పాషా, అరటి పండ్లు ఏర్పాటుచేసిన ఆకుల సైదులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైనందుకు వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు యూనియన్ నాయకులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ మరియు పాలకవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, యూనియన్ ప్రెసిడెంట్ నునావత్ కిషన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ పాషా, కత్రం గిరి, బి భద్రం, సెక్రటరీ షేక్ జానీ, ట్రెజరరి 2 ముదిశెట్టి రామ్మూర్తి, జాయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు, ఈసీ మెంబర్ గట్ల అంజి, దుర్గారావు దిలీప్, వీరబాబు, రఘు, గోపి యూనియన్ నాయకులు పాల్గొన్నారు



## అభివృద్ధి ప్రదాత మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు

- **సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** రామన్నపాలెం నుండి కట్లేరు కాలువ ఏటి వరకు సుమారు2 కోట్లు రూపాయలతో బీట్ రోడ్ మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తుందని గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని విశ్వసించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నారని ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణానికి తాగునీటి సదుపాయానికి విద్య వైద్య రంగానికి వారు ఎంతో కృషి చేస్తున్నారని ఆమె కొనియాడారు రామన్నపాలెం గ్రామాభివృద్ధిలో నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గ్రామంలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి ఇప్పించండి



**కారేపల్లి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నీళ్లు ఇప్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్ల లో సింగరేణి మండలానికి ఏ ప్రాజెక్టు ద్వారా చుక్కనీరు అందలేదని, వర్షాదారం, చెరువులు, బోర్లపైనే ఆధారపడి వ్యవసాయం నడుస్తుందన్నారు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితిలో సింగరేణి మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వినతిలో తెలిపారు. సింగరేణి మండలలోని రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదిగుంపు మీదిగా సీతారామ ప్రాజెక్టు నీటిని కాలువ ద్వారా తరలించే పనులు జరుగుతున్నాయన్నారు. కాలువల కోసం మండల రైతుల భూములు కోల్పోతున్నా చుక్కనీరు మండలానికి అందే అవకాశం లేదన్నారు. ప్రాజెక్టు డిజైన్ మార్చి సింగరేణి మండలానికి నీరు అందించాలని కోరారు. కాలువలకు భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అమలు చేయలేదన్నారు. ఇచ్చిన పరిహారంలో అవకతవకలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వీటిని విచారించి న్యాయం చేయాలని మెరుగైన పరిహారం నిర్వాసితులకు అందాలని వినతిలో డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించినవారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ఆదెర్ల వినయ్, నల్లబెల్లి ప్రతాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి

- పెండింగ్ పనులను తక్ష ణమే పూర్తి చేయాలి
- శాఖల మధ్య సమన్వ యంతో సమస్యల పరి ష్కారం
- ఈ-ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆ దేశించారు. సోమ వార ం కలెక్టరేట్‌లో పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ★ శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రతి సోమవారం ఇంటర్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. వైరా ప్రాంతంలో గ్రావెల్ ఫిల్లింగ్‌కు అవసరమైన అనుమతుల విషయంలో గనుల శాఖ (AD Mines) పరిశీలించి వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.అన్ని జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను ఈ–ఆఫీస్ ద్వారానే త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కట్టుబడి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.పంటల కొనుగోలు కోసం వినియోగించే వాహనాలకు జిపిఏస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని, దీని కోసం అవసరమైన నిధులు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు.

జిపిఎస్ ట్రాకింగ్ విజయవంతమైతే భవిష్యత్తులో ట్రక్ షీట్ కూడా ఆన్‌లైన్ లో జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.

హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ లో మన ఖమ్మం జిల్లా ముందు వరుసలో ఉందని, ఇప్పటి వరకు 3040 మంది బాలికలకు మనం హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ వేశామని, దీనికి కృషి చేసిన వైద్య అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 3040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించామని, ఇది సురక్షితమైనది అని 100 శాతం బాలికలందరికి వ్యాక్సినేషన్ చేయాలని అన్నారు.

ఎండాకాలంలో త్రాగునీటికి జిల్లాలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు



**ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పోందాలని సూచించారు.. ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు పనిచేస్తున్నారాన్నారు..ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో విక్రయించి క్వింటాలుకు 2400 రూపాయలు మద్దతు ధర పొందాలని,కేంద్రలకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,కోనుగోలను పారదర్శకంగా చేపట్టాలన్నారు..కోనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం

- గ్రామ ప్రజలకు అండగా ఉంటానన్న సర్పంచ్



**ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** అమ్మపేట గ్రామానికి చెందిన షేక్ రంజాన్ తల్లి షేక్ ఫాతిమా స్వర్గస్తులైన వార్త మమ్మల్ని తీవ్ర దుఃఖంలో ముంచెత్తింది. ఆమె క్రమశిక్షణ, ప్రేమ మరియు మమకారానికి మారుపేరుగా నిలిచారు. ఆమె లేని లోటు వారి కుటుంబానికి ఎన్నటికీ తీరనిది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము . ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన అమ్మపేట గ్రామ సర్పంచ్ (మేకపోతుల భద్రమ్మ వెంకన్న) ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ ఉదారత వారి కుటుంబానికి కొండంత అండగా నిలిచిందిఅని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మేకపోతుల భద్రమ్మ వెంకన్న, మాజీ సర్పంచ్ ఊ టుకూరి గోపయ్య , షేక్ హాసన్, ఆడెపు రాధాకృష్ణ ,బొడ్డు రాంబాబు ,షేక్ సైదా హుస్సేన్ ,షేక్ లాల్ ,6వ వార్డు మెంబర్ ఊటుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రా రెడ్డి



**మధిర ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల మేరకు నేటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రా రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మధిరలో ఘనంగా నిర్వహించారు. రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గంలో పుట్టినటువంటి అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నతమైనటువంటి కొలంబియా యూనివర్సిటీ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించినట్టు తెలిపారు. గొప్ప విద్యావేత్తగా, గొప్ప న్యాయ కోవిదుడిగా, ఒక గొప్ప ఆర్థిక వేత్తగా ఎదిగి దేశానికి ఎంతో సేవ చేసినట్లు కొనియాడారు. మొక్కవోని దీక్షతో ఎంతో కష్టపడ్డారు కాబట్టి ప్రపంచంలో ఎక్కువ డిగ్రీలు అంబేద్కర్ సంపాదించినట్లు తెలిపారు. ప్రపంచంలో గొప్ప వ్యక్తుల్లో అంబేద్కర్ ఒకరు అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే సమాజంలో నేడు రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంబేద్కర్ కృషివల్లే అంటరానితనం చాలావరకు తగ్గుముఖం పట్టిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర లెక్చరర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ దేశానికి కత్తి కంటే పదునైన ఆయుధం ఓటు హక్కు అని, ఓటు హక్కు స్ఫూర్తితోనే అంబేద్కర్ కలలు కన్నా సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ, కెరీర్ గైడెన్స్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఇందిర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజాత, డాక్టర్ నాగరాజు, పి శ్రీనివాస్, పి.లక్ష్మీనారాయణ, కె వెంకటేష్, ఎస్.కె.ఇమ్రాన్, పి మాధురి, ఎం హారిక పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను ముదిగొండ మండల వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. గ్రామ స్థాయిలలో రోడ్డు భద్రతా కమిటీలు ఏర్పాటు చేపించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. గ్రామాలలో రోడ్ల పైన ఏర్పడిన గుంత ల ను పూడ్చేలా, దారుల గుండా ప్రమాదకరంగా పెరిగిన చెట్లను,పొదలను తొలగించే లా చర్యలు తీసుకోవడం,రోడ్డు భద్రత గురించి గ్రామాలలో అవగాహన కల్పించడం ఈ కమిటీ ల విధి. అలాగే ముదిగొండ,ఏడవల్లి,మేడిపల్లి,పమ్మి, పెద్దమండవ,వల్లభి గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వల్లభి లో నిర్వహించిన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిధిగా వచ్చి ఎరైవు – ఎలైవ్ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** మెప్మా ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతరామనాథం తో కలిసి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు రైతుకి నష్టం కలిగించకూడదని రైతుని రాజు చేయాలని ఉద్దేశంతో రైతులకు మేలు కల్పించడం లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గార్ల చొరవతో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు . ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్ మున్సిపల్ కమిషనర్ సంపత్, 22వ వార్డు కౌన్సిలర్ నాగార్జున కాంగ్రెస్ నాయకులు రామనాథం తదితరులు పాల్గొన్నారు.